తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
8 ఏప్రిల్ 2024
పేజీలు : 08




## ఏజెన్సీలో రెచ్చిపోతున్న
# మట్టి మాఫియా

- యధేచ్ఛగా మట్టి రవాణా





**ఏటూరునాగారం, ఏప్రిల్ 07(జనంసాక్షి) :** ఏజెన్సీలో రోజురోజుకి పెట్రేగిపోతున్న మట్టి మాఫియా ఆగడాలు మరింత శ్రుతి మించుతున్నాయి. అక్రమ మట్టి తోలకాలు నిలుపుదల చేయడానికి వెళ్లిన రెవిన్యూ అధికారం అడ్డగించినట్లు సమాచారం. విషయం పూర్వాపరాలలోకి వెళితే ఏటూరునాగారం మండలం, శంకరాజుపల్లి గ్రామంలోని సమీప చెరువులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా జెసిబి వాహనంతో పెద్ద ఎత్తున ట్రాక్టర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తూ విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ట్రాక్టర్ నడిపే డ్రైవర్లు మైనర్లు కావడం వారికి ఎలాంటి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం యదేచ్ఛగా పట్టపగలే మట్టిని తరలిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు సమాచారం అందుకున్న స్థానిక రెవెన్యూ అధికారులు అక్రమంగా మట్టి తరలిస్తున్న ప్రదేశానికి వెళ్లడంతో రెవెన్యూ అధికారులతో అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి ఓనర్, పలువురు ట్రాక్టర్ యజమానులు రెవెన్యూ అధికారులపై అమర్యాదగా ప్రవర్తిస్తూ వారి విధులకు ఆటంకం కలిగించారని వారు వాపోతున్నారు. టాక్టర్లు, జెసిబి ని సిజ్ చేయకుండా అడ్డుపడినట్లు తెలుస్తుంది. తమ విధులకు ఆటంకము కలిగించి తమపై అసభ్యకరంగా, దురుసు గా మాట్లాడం జరిగిందని అందుచేత స్థానిక పోలీస్ స్టేషన్లో స్థానిక రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.



# ములుగు అడవికి కార్చిచ్చు

- వందల ఎకరాల్లో అడవి దగ్ధం

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్07 (జనం సాక్షి):** ములుగు జిల్లాలోని పస్రా తాడ్వాయి అటవీ ప్రాంతం లో కార్చిచ్చురగులుకుంది. ఆదివారం ఉదయం సంభ వించిన అగ్ని ప్రమాదంలో వందలాది ఎకరాల్లో అటవీ ప్రాంతం దగ్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అటుగా వెళుతున్న గుర్తుతెలియని వ్యక్తులు విసిరిన అగ్గివల్ల ఎటురునారం అభయా రణ్యంలో వారం రోజులుగా అడవి అంటుకొని వందలాది రకాల చెట్లు అగ్గివల్ల బుగ్గి అవుతు న్నాయి. తమకు ప్రాణదారమైన అడవి అగ్నిప్రమాదం కారణంగా దహనం అవుతుం డడంతో అడవిలో జీవించే వన్యప్రాణులుప్రాణ భయంతో దిక్కు తోచని స్థితిలో పరుగులు తీస్తూ సమీప గ్రామాల వైపు పరుగులు పెడుతున్నట్టు తెలుస్తోంది. సమా చారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది మంటలను ఆర్పే ప్రయ త్నం చేస్తున్నారు. భారీగా పొగ మేఘాలు కమ్ముకోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# ఇంకా జీతాలు పడలే..

- నెన్నెల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో టీచర్ల ఆవేదన
- ప్రభుత్వం కరుణించినా అధికారులు అడ్డుకున్నారా?




**బెల్లంపల్లి, ఏప్రిల్ 7, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకి ఠంచనుగా ఒకటో తేదీనే జీతాలు పడేలా చర్యలు తీసుకొని ఉద్యోగుల కళ్ళల్లో వెలుగులు నింపింది. ఈనెల కూడా రాష్ట్రంలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున వేతనాలు బ్యాంకుల్లో జమ అయ్యాయి. కానీ బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం నెన్నెల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 16 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు పడలేదు. మండలంలోనే అన్ని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు జీతాలు వచ్చినప్పటికి నెన్నెల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులకు జీతాలు రాకపోవడంతో అవాక్కయ్యారు. మార్చి నెల ఆర్థిక సంవత్సరం ముగింపు నెల కావడంతో వచ్చిన జీతమే ఆదాయపు పన్నులో వెళ్లిందని, ఈనెల జీతం ఆలస్యం కావడం వల్ల ఈఎంఐలను సకాలంలో చెల్లించలేక ఫెనాల్టీ కట్టాల్సి వస్తుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉద్యోగుల మీద ప్రేమతో ఒకటో తేదీన జీతాలు విడుదల చేసినా తమకు మాత్రం ఒకటో తేదీన జీతాలు రాక తిప్పలు పడుతున్నామని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాల విషయమై సంప్రదిస్తే గత నెల 30 తారీఖున బిల్లులు పంపించామని అయినా జీతాలు రాలేదని అన్నారు. ఆన్లైన్ లో ఎక్కడ పెండింగ్ ఉందో చెక్ చేద్దామని చూస్తే సైట్ ఓపెన్ కావడం లేదని వారు వివరించారు. సబ్ ట్రెజరీ కార్యాలయంలో సంప్రదిస్తే అన్ని బిల్లులు పంపించామని చెబుతున్నారని జీతాలు ఎందుకు పడలేదో తమకు తెలియదని వారు చెప్పినట్లు ఉపాధ్యాయులు వివరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జీతాలు పడేలా చర్యలు తీసుకోవాలని నెన్నెల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ఆటో బోల్తా.. యువకుడు మృతి

- మరొకరికి స్వల్ప గాయాలు



**మహదేవపూర్ ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** కాటారం నుండి మహదేవపూర్ కు వస్తున్న ప్యాసింజర్ ఆటో అదుపుతప్పి జాతీయ రహదారిలోని అయ్యప్ప టెంపుల్ సమీపంలో శనివారం రోజున ఆటో బోల్తా పడడంతో బలమైన గాయాలు కావడంతోయువకుడు మృతి చెందిన సఘటన మరొక వృద్ధిని స్వల్ప గాయాలు. స్థానికులు తెలిపిన కథనం మేరకు కాటారం నుంచి మహదేవపూర్ కు ప్రయాణికులను తీసుకువస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ప్రమాదంలో సూరారం గ్రామానికి చెందిన పుల్యాల నరేష్ ( 20 ) కు బలమైన గాయాలు కావడంతో మరొకరు రాపల్లి కోట గ్రామానికి చెందిన గడ్డం ఆశయ్య (58) కు గాయాలు కావడంతో అంబులెన్స్ లో మహదేవపూర్ ప్రభుత్వం సామాజిక వైద్యశాలకు తరలించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఉన్న వంద పడకల ప్రదానం ఆసుపత్రికి తరలించారు అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం మిగతా 2లో..

# మత సమరస్యానికి ప్రతీక రంజాన్

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, హిందూ ముస్లింలు స్నేహభావంతో జరుపుకునే పండుగ రంజాన్ పండుగ అని, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు, ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బషరత్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సి-రాజేందర్ రెడ్డి తో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని మానవాళి శ్రేయస్సు కోసం నెల రోజుల పాటు మిగతా 2లో..

# డిజెల ఏర్పాటుకు అనుమతులు లేవు

● **హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి**

**వరంగల్ ఈస్ట్ ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** డి.జె వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డి.జె లకు ఎలాంటి అనుమతులు లేవని హనుమకొండ ఏసీపీ ఓ ప్రకటన తెలియజేసారు.అర్ధరాత్రి సమయాల్లో పెళ్ళి ఊరేగింపు వేళ డిజెలు ఏర్పాటు చేయడం ద్వారా డి.జె లకు అనుమతులు లేవని హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి అన్నారు. డిజె వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, డి.జె లకు ఎలాంటి అనుమతులు లేవని హనుమకొండ ఏసీపీ ఓ ప్రకటన తెలియజేసారు.అర్ధరాత్రి సమయాల్లో పెళ్ళి ఊరేగింపు వేళ డిజెలు వినియోగిస్తుండంటో వీటి ద్వారా అధిక అధిక శబ్దాలు వస్తుండడంతో హృద్రోగులు,వృద్ధులకు ఆరోగ్య సమస్య ఉత్పన్నం కావడంతో పాటు పరీక్షల వేళ విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల ఫిర్యాదులు వస్తుండటంతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచనల మేరకు డిజే ల వినియోగంపై పోలీసులు చర్యలు



చేపట్టారు. ఇందులో భాగంగా ఇకపై నగరం డి.జె లు ఏర్పాటుకు అనుమతి లేదని ఎవరన్నారు డి.జెలు ఏర్పాటు చేస్తే డి.జె ను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడుతాయని. అలాగే వివాహ ఊరేగింపులు కూడా రాత్రి 10.30 లోపు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని. ఎవరైనా పోలీసుల ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకోబడుతాయని హనుమకొండ ఏసీపీ హెచ్చరించారు.

## ఆటో బోల్తా.. యువకుడు మృతి

కోసం వరంగల్ ఎంజీఎం కు తరలిస్తుండగా మార్గమధ్యంలో పరకాల దగ్గర మృతి చెందాడు. మృతుడు నరేష్ తల్లిదండ్రులు కూలి పని చేయడానికి ఆంధ్రప్రదేశ్లోని గుంటూరుకు వెళ్లారు. కొడుకుమృతి చెందిన విషయం తెలవడం ఆలస్యం అయిందని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు చేయడంతో కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేసినట్లు రెండవ ఎస్సై చక్రపాణి తెలిపారు.

## మత సమరస్యానికి ప్రతీక రంజాన్

ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష పాటించడం అభినందనీయం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ మతసామరస్యం కోసం పాటుపడుతుంటే, బిజెపి పార్టీ మాత్రం మతాల మధ్య చిచ్చు పెడుతోందని వాపోయారు, ప్రస్తుత ఎలక్షన్ల అనంతరం తమ సమస్యలు దరఖాస్తు రూపంలో అందజేసినట్లయితే పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సి రెడ్డి, ముస్లిం సోదరులకు సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి లను ముస్లిం మతపెద్దలు పూలమాలలు సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనా రాయణ, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ , ఎర్రబెల్లి రాఘవరావు, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి మదర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి సర్వర్ఖాన్, బైరు భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబు పరామర్శ

**మహదేవపూర్ ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** మహదేవపూర్ మండల కేంద్రానికి చేందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గత కొద్ది రోజులుగా బాబోద్దీన్ ఆనారోగ్యంతో బాధపడు తున్న బాదిత కుటుంబాని ఓదార్చి దైర్యం చెప్పిన ఐటీ శాఖ మంత్రి దుద్దీల్ల శ్రీధర్ బాబు. వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటరాజబాపు తదితరులున్నారు.

## పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అందరూ సైనికుడిలా కృషి చేయాలి

● **మాజీ ఎంపి సీతారాం నాయక్**

**వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్07 (జనంసాక్షి):** వెంకటాపూర్ మండల కేంద్రంలో బిజెపి ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా మహబూబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ పాల్గొన్నారు.పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ఓటర్లలో చైతన్యం కలిగించాలన్నారు.విశ్వ గురువుగా పేరుగాంచిన నరేంద్ర మోడీ ముచ్చటగా మూడుసార్లు ప్రధానమంత్రి ఇవ్వాలని కేవలం భారత దేశమే కాక,ఇతర దేశ ప్రజలు కూడా నరేంద్ర మోడీ ని ప్రధాని కావాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో సిరికొండ బలరాం జిల్లా అధ్యక్షులు, భూక్య జోహార్ లాల్ జిల్లా ఉపాధ్యక్షులు,కొత్త సురేందర్ రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి



రవీంద్ర చారి జిల్లా కార్యదర్శి, అల్లే శోభన్, కాకపోతేల యాదగిరి గౌడ్,రవి రెడ్డి,జిల్లా నాయకులు,పైడాకులం మల్లేష్ మండల అధ్యక్షులు,గూడెపు సంతోష్ మండల ప్రధాన కార్యదర్శి,కన్నబోయిన వీరేందర్,కారు పోతుల దేవేందర్, కొత్త వీరస్వామి మండల ఉపాధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు,డి ప్రేమ్ సింగ్,గొల్లపల్లి రవి,కుమారస్వామి,రెడ్డి సతీష్,ఎం.సాంబయ్య,కే. వీరనారాయణ,పి.గిరిబాబు,జి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ సమ్మేళనం

**భీమదేవరపల్లిబీఏప్రిల్ 07( జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ లో 1995 నుంచి 2005 తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు 20 ఏళ్ల తరువాత అదే పాఠశాలలో మళ్లీ కలుసుకున్నారు. 49మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాఠశాల నాటి ప్రధానోపాధ్యాయులు హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ముందుగా తన తోటి చదువుకున్న విద్యార్తులు అకాల మృతి చెందిన వారికి నివాళులర్పించారు.అప్పటి మధుర జ్ఞాపకాలతో ఉల్లాసంగా గడిపారు. అప్పటి గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు గొల్లపల్లి లక్ష్మయ్య, రాజిరెడ్డి గుడికందుల సుదర్శన్, బత్తిని మోహన్, మాడిశెట్టి



శ్రీకాంత్, బత్తిని రాంబాబు, మార్పాక శ్రీనివాస్, హైమా, జమున, జయంతి, పావని, విద్యార్థులు ఉడుత శ్రీనాథ్ , చిట్కూరి రంజిత్ ,గన్ను వినిల్ సుతార్ సతీష్,చిట్కూరి శ్రీనివాస్, తౌటం రాజేష్, గట్టు సురేష్, పిల్లల శ్రీధర్, లవన్ ,కిరణ్ , బొల్లంపల్లి రాజు, మార్పాటి ప్రవీణ్ రెడ్డి, తాళ్ల చరణ్, శ్రవణ్, భవ్య లావణ్య, బిందు, శ్రీహర్షిని, శ్రావణి అనంతలక్ష్మి, స్రవంతి , ప్రవళిక జానకిరాణి పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో ఐటీ శాఖ మంత్రి దుద్దీల్ల శ్రీధర్ బాబు

**మహదేవపూర్ ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** మహదేవపూర్ మండల కేంద్రంలోని మదీనా మజీద్ లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన చేసి అనంతరం మజీద్ కమిటీ మైనార్టీ అధ్యక్షులు గయాజ్ ఖాన్ తో పాటు మాజీ అధ్యక్షులు కమిటీ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకు ఘనంగా శాల్వతో సన్మానించారు. అనంతరం ఇఫ్తార్



విందులో పాల్గొన్ని ముస్లిం సోదరులకు కృతజ్ఞతలు తేలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ. మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధేయ్యమని ఐటీ శాఖమంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మైనార్టీలకు అభివృద్ధి చేశామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## హత్యాయత్నం కేసులో ఇద్దరి రిమాండ్

**కౌటాల, ఏప్రిల్ 8 (జనంసాక్షి) :** మండలంలోని బాలేపల్లి గ్రామానికి చెందిన కోబ్రాగడే దీప్ చంద్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన జాడి బాలు, జాడి ప్రియాంకలు గొడ్డలితో గత నెల 27న దీప్ చంద్ మెడ పై దాడి చేసి గాయపరినట్లుఎ సై మధుకర్ తెలిపారు, అయన తెలిపిన వివరాల ప్రకారం గతంలో ప్రియాంకకు దీపిచంద్ కు అక్రమ సంబంధం ఉన్నదని పలుమార్లు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీలు కూడా జరిగాయి. ఇది దృష్టిలో పెట్టుకొని తమ వైవాహిక జీవితానికి దీప్ చంద్ అడ్డుగా వస్తున్నాడని గ్రహించి మార్చ్ 27వ తేదీ రాత్రి రెండు గంటల సమయంలో తన పంట చేను నుండి ఇంటికి వస్తున్న దీపిచంద్ పై జాడి బాలు, ప్రియాంకలు గొడ్డలితో నాలుగుసార్లు దాడి చేసి గాయపరిచారు. బాధితుడి చెల్లె అయినా జాడి కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి ఆదివారం రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు,గ్రామాల్లో ఎక్కడైనా ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయకూడదని తెలిపారు,

## నల్లగుంట క్రికెట్ టీమ్‌కు టీ షర్ట్స్ పంపిణీ చేసిన మందల మానస ప్రణయ్ రెడ్డి



**వెంకటాపూర్ (రామ ప్ప), ఏప్రిల్ 07 (జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన క్రికెట్ టీమ్‌కు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. నల్లగుంట గ్రామానికి చెందిన మందల మానస ప్రణయ్ రెడ్డి దంపతులు నల్లగుంట గ్రామానికి చెందిన టీమ్ సెమీ ఫైనల్‌కు చేరడం తో టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీమ్ మెంబెర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ మంత్రికి సన్మానం



**మహదేవపూర్ ఏప్రిల్ 7( జనంసాక్షి) :** ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దీల్ల శ్రీధర్ బాబు కు సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి ఎంపీటీసీ రమాదేవి దంపతుల నివాసములో తేనేటివి విందులో పాల్గొన్న. ఐటిశాఖ మంత్రి దుద్దీల్ల శ్రీధర్ బాబు. తేనేటి విందు స్వీకరించిన అనంతరం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు సింగల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ఎంపీటీసీ రమాదేవి దంపతులుకలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. కాటారం మండల పార్టీ అధ్యక్షులు వెన్నూరి ప్రభాకర్ రెడ్డి. ఎంపీపీ రాణి భాయ్ జెడ్పిటిసి గుడాల అరుణ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## భూనిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్లాట్స్ పరిశీలించిన భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్



**మల్హార్, ఏప్రిల్ 07(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం ఓసిపి బ్లాక్-1 ఉపరితలంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ ప్యాకెజి కల్పనలో భాగంగా మిగిలిన కొందరు భూ నిర్వాసితుల ఇండ్ల కోసం సర్వే 610,614 లలో 8 ఎకరాల భూమి సేకరణలో భాగంగా ఆదివారం భూపా లపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటే శ్వర్లు ,ఆర్డీఓ మంగీలాల్ పరిశీలించారు. అనంతరం కాపురంలో ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో పిడిఏఫ్ కింద గిరిజనులకు నూతనంగా నిర్మించిన ఇండ్లను, తొలగించిన ఇండ్లను నాలుగు ఇండ్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి అవినాష్,తహశీల్దార్ రవి కుమార్, ఏఎమ్మార్ పిఆర్ఓ మల్లేష్,ఆర్ఐ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వదీప్తి పాఠశాల 8వ వార్షికోత్సవం పలువురిని అలరించిన చిన్నారుల నృత్యాలు



**మల్హార్, ఏప్రిల్ 07(జనం సాక్షి)**మండలంలోకొ య్యు ర్ గ్రామంలోని విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రాథ మిక పాఠశాలలో శనివారం అంగరంగావైభవంగా 8వ వార్షికోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్, ఎంకె సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకల్లో చిన్నా రులు చేసిన నృత్యాలు పలువురిని అలరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడారు నేటి చిన్నారులే రేపటి పౌరు లున్నారు. ఎనిమిది ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో చిన్నా రులకు ఆంగ్లంలో విద్యానందిస్తూ పేద విద్యార్థు లను ప్రోత్సహిస్తున్న కరస్పాండెంట్ సుదర్శన్ ను అభినందించారు.విద్యార్థులు చదువు తోపాటు ఆటపాటల్లో రాణించా లన్నారు. అనంతరం హాజరైన పలువురుకి శాలువా లతో ఘనంగా సన్మానించి,మేమేంటో,బొకేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి కొండ రాజమ్మ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు సత్యనారా యణ,కొయ్యుర్ ఎస్ఐ సతీమణి స్వప్న,జర్నలిస్టులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## వైభవంగా కట్ట మల్లన్న స్వామికి బోనాలు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 07 (జనం సాక్షి)** చారిత్రక ఓరుగల్లు మహానగరానికి సమీపంలోని గొర్రెకుంట గ్రామ ప్రాంతంలో ఉన్న శ్రీ కట్ట మల్లన్న స్వామి దేవాలయంలో ఆదివారం బోనాలు సమర్పించి భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. సంక్రాంతి పర్వదినం నుండి ఉగాది పర్వదినం వరకు జరుగు ఈ కట్ట మల్లన్న స్వామి బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామివారికి కళ్యాణము పెద్దపట్నం అతి వైభవంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గొర్రెకుంట గ్రామంలో గల మేదరబోయిన వంశస్థుల గృహం నుండి పల్లకిలో గ్రామస్తులు భక్తులు ఆచారవంతుల సమక్షంలో మేళా తాళాలతో డోలు వాయిద్యాలతో మహా ఊరేగింపుగా దేవాలయానికి తీసుకు రావడం జరిగింది. ఒగ్గు కథ, ఒగ్గు పూజారులతో వైభవంగా చెప్పడం జరిగింది. వరంగల్ జిల్లా నలుమూలల నుండి కట్ట మల్లన్న స్వామి దేవాలయానికి వచ్చి భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మనసులోని కోరికలను కోరడం జరిగింది. వేలాదిగా వచ్చిన భక్తులకు ఆలయ కార్యనిర్వాహణ అధికారితో పాటు సిబ్బంది అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## ఎమ్మెల్యే రామారావు పటేల్ నేతృత్వంలో వన్నెల్ కె గ్రామానికి తరలిన రైతులు

### ఎత్తిపోతల పథకాలపై రైతులకు అవగాహన

**భైంసా మార్చ్ 07 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,ముధోల్ ను సస్య శ్యామలం చేయడమే నా ధ్యేయం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పవర్రామారావుపటేల్





ముధోల్ నియోజకవర్గం రైతాంగం సాగునీటి పై మరింత అవగాహన ఉండాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నేతృత్వంలో నందిపేట మండలం వన్నెల్ కె గ్రామానికి తరలి వెళ్లారు. అక్కడి గ్రామ రైతులు ఎత్తిపోతల పథకం వినియోగించుకుంటున్న తీరును ఎమ్మెల్యే రైతులకు వివరించారు. ప్రతి సంవత్సరం రెండు పంటలు తీస్తూ అక్కడ రైతులు ఆదర్శంగా నిలవడంతో మన ప్రాంతానికి చెందిన బ్రహ్మన్ గావ్, అష్ట, గన్నోరా, కన కాపూర్, అబ్దుల్లాపూర్, వడ్తల్, జోర్ పూర్, గోడిసేరా, చింత కుంట, లోకేశ్వరం, పిప్రి, ధర్మోరా కు చెందిన దాదాపు 150 మంది రైతులు వాహనాల్లో వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవ గాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ వన్నెల్ కే గ్రామ రైతులను ఆదర్శంగా తీసుకొని మన ప్రాంతారైతాంగాం ముందుకు సాగాలని సూచించారు. అక్కడి రైతులు సంఘంగా ఏర్పడి ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన చిన్నచిన్న రిపేర్లు వారే చేయించుకుంటు సాగునీటిని వాడుకుని అధిక దిగుబడులు సాధించడం మంచి పరిణామం అన్నారు. నియోజకవర్గంలో గోదావరి నది పరివాహక ప్రాంత గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలను మరింత అభివృద్ధి పరచడమే తన ధ్యేయమన్నారు. నియోజకవర్గంలో రైతాంగానికి సాగునీరు అందించేందుకు పాటుపడతానని అందులో భాగంగానే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఒక్కటై ఐక్యంగా పనులు చేసుకుంటేనే వ్యవసాయ రంగంలో పురోగతి సాధించవచ్చు అన్నారు. రాజకీయాలకతీతంగా రైతులంతా ఒక్కటి కావాలన్నారు. రైతు కమిటీలు ఏర్పాటు చేసి అందరి అభిప్రాయం మేరకు ముందుకు సాగితే వ్యవసాయంలో మరింత సక్సెస్ కావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బిజెపి నాయకులు సౌండ్లి సౌన్లి రమేష్, వెంగల్ రావు లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ రాజారెడ్డి, రైతులు, నీటి సంఘము సభ్యులు తదితరులు ఉన్నారు.

## అయ్యా మంచి నీళ్లు ప్రభో

### నాచారం ఎస్టీ కాలనీ వాసుల కష్టాలు

**మల్హార్, ఏప్రిల్ 07(జనంసాక్షి)** వ్యవసాయ బోర్ బావుల వద్దకు పరుగులు తీస్తున్న గిరిజనులుఈ సంవత్సరం వేసవి ప్రారంభంలోనే ఎండలు మండటంతో భూగర్భజలాలు అడుగంటంతో మండలంలోని నాచారం గ్రామంలో ఎస్టీ కాలనిలో (నాయకపోడు వాడ) తాగునీటి కటకట ఏర్పడింది. వార్డులో ఉన్న బోర్ మోటార్ వట్టిపోవడం,దీనికి తోడుగా మూడు రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజై నీరు రాకపోవడంతో కాలనీ ఆదివాసీ గిరిజనులు గొంతు తడుపుకునేందుకు వ్యవసాయ బోర్ మోటర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. అసలే ఎండలు మండుతున్న నేపథ్యంలో తాగేందుకు గుక్కెడు నీరు లేక అల్లాడుతున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు వ్యవసాయ బోర్ బావుల వద్దకు నీటి వెళితే బోర్ బావుల యజమానులు నీటి కోసం రావద్దని చెబుతున్నట్లుగా గిరిజనులు వాపోతున్నారు.నీటి సమస్యపై స్థానిక అధికారులకు విన్నవిస్తే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ తోపాటు ఉన్నతాధికారులు పలుమార్లు



ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.ఇప్పటికైనా గిరిజనుల తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నారు

## ఐఎంఎ వారి సేవలు ప్రశంసనీయం

### బల్దియా కమీషనర్ అశ్విని తానాజి వాకడే

### పారిశుధ్య సిబ్బందికి ఉచిత గుండె వ్యాధుల శిబిరం

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 07 (జనం సాక్షి)** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఎ)వారి సేవలు ప్రశంసనీయం అని బల్దియా కమీషనర్ అశ్విని తానాజి వాకడే అన్నారు.ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఐ ఎం ఎ హాల్ లో బల్దియా పారిశుధ్య సిబ్బంది కోసం ఐ ఎం ఎ వరంగల్ శాఖ వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వ్యాధుల శిబిరాన్ని కమీషనర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి ప్రసంగించారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ నా ఆరోగ్యం - నా హక్కు అనే నినాదం తో ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్యదినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని, నగరాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్న పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం స్పందించి సామాజిక దృక్పథం తో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని,వేసవి కాలం దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోను జాగ్రత్తల గురించి అవగాహన కలిగించడం తో పాటు సి ఎం హెచ్ ఓ సహకారం తో ఐ ఎం ఎ వారు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు అందుబాటు లో ఉంచేలా చూడాలని, 14 మంది నిపుణులైన హృద్యోగ డాక్టర్ లతో సిబ్బంది కి స్క్రీనింగ్ పరీక్షలు కొనసాగించాలని కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భం గా పారిశుధ్య సిబ్బంది కి ఉచితం గా బి పి షుగర్ పరీక్షల తో పాటు అవసరం మేరకు 2డి ఎకో పరీక్షలు నిర్వహించి మందులు



అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్ ఐఎంఏ వరంగల్ అధ్యక్షులు డా. మహమ్మద్ అన్వర్ సెక్రెటరీ డా. బింగి శ్రీనివాస్ ట్రెజరర్ డా. దిడ్డి శ్రావణ్ కుమార్ ,డాక్టర్ అజిత్ ముహమ్మద్, డా.నాగార్జున రెడ్డి కార్డియాక్ డాక్టర్లు రామకృష్ణ నరేష్ కుమార్, మమత రెడ్డి, రామ్ రెడ్డి, షఫీ, రామ కృష్ణారెడ్డి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిదీ

## మాల మహానాడు జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య



**బచ్చన్నపేట ఏప్రిల్ 7( జనం సాక్షి)**భారతదేశానికి స్వతంత్రం వచ్చి గత 75 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ఉన్నటువంటి బి సి. ఎస్సీ. ఎస్టి. మైనార్టీ వర్గాలలో ఎలాంటి అభి వృద్ధికి ఈ కులాలు నోసు కోలేదని అలాంటప్పుడు రా జ్యాంగాన్ని మార్చే కుట్ర కొన్ని పార్టీలు చేస్తున్నాయని అలాంటప్పుడు రాజ్యా ంగాన్ని కాపా అడుకునే బాధ్యత మన అందరిదీ అని జాతీయ మాల మహానాడు జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నరసయ్య అన్నారు. ఆదివారం బచ్చన్న పేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్ర పోస్టర్ను మాల మహానాడు ఆధ్వర్యంలో ఆవిష్కరి ంచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రప ంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపం చంలోని అన్ని దేశాల రా జ్యాంగాలను అనుసరించి భా రతదేశ రాజ్యాంగాన్ని ఎం తోమంది మేధా వులతో కలిసి భారత రాజ్యా ంగాన్ని అన్ని కుల మత బేధాలు తేడా లేకుండా అన్ని వ ర్గాలు అభివృద్ధి చెందాలని రా జ్యా ంగాన్ని ర చించారని అన్నారు కానీ కొన్ని రాజకీ య పార్టీలు రాజ్యాంగాన్ని మార్చే ప్రయ త్నాలు చేస్తు న్నందున . జాతీయ మాల మహానాడు అధ్య క్షు లు అద్దంకి ద యాకరు. తెలంగాణ మాల మహా నాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ యాత్ర ఈనెల 2 తారీఖున ఆలంపూర్లో ప్రారంభమై రేపు హైదరాబాద్ మేడ్చల్ లో ముగింపు సభ ఉంటుందని అందుకు ప్రజాస్వా మ్యవాదులు. విద్యార్థులు. మేధావులు. రాజకీయాలకు అతీతంగా అందరు పాల్గొని రాజ్యాంగ రక్షణ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తమ్మడి మహేందర్. చిలుముల విజయ భాస్కర్. మల్యాల రమేష్. సనాది క్రాంతి కుమార్. నర్సింగా శివకుమార్. బల్లె యాదగిరి. గొర్ల అబ్బయ్య. గొర్ల బాల నరసయ్య. చిలుముల రమేష్. తమ్ముడి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ఎరిక్ సోల్హేమ్ మాటలు స్ఫూర్తిదాయకం

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 07 (జనం సాక్షి)** అడవులు, వన్యప్రాణుల సంరక్షణే లక్ష్యంగా అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు తెలంగాణ అటవీశాఖ చేపడుతున్న చర్యలను గుర్తించి, ప్రశంసించినందుకుగాను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రముఖ పర్యావరణవేత్త ఎరిక్ సోల్హేమ్ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అటవీ శాఖ మరింత ఉత్తేజంతో పనిచేసేందుకు వారి మాటలు స్ఫూర్తినిస్తాయని మంత్రి అన్నారు. అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమా దాల నివారణకు తెలంగాణ అటవీ శాఖ చేపడుతున్న చర్యలను ప్రశంసిస్తూ ఎరిక్ సోల్హేమ్ ఆది వా రం ఎక్స్ లో తన అభిప్రాయన్ని వ్యక్తం చేస్తూ పోస్ట్ చేశారు. అటవీ సిబ్బందికి అడవుల్లో సంభవించే అగ్ని ప్రమాదాలను ఎదుర్కోవటం, మంటలను ఆర్పడం అత్యంత కష్టతరమైనదే కాకుండా సవాలుతో కూడుకున్నదని ఆయన అన్నారు. అడవుల్లో విస్తరిస్తున్న మంటలను ఆర్పుతున్న సిబ్బందిని హరిత సైనికులు (గ్రీన్ సోల్జర్స్) గా ఎరిక్ సోల్హేమ్ అభివర్ణించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మం టలు వ్యాపించకుండా వీరు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నందునే అడవులు, వన్య ప్రాణు లకు రక్షణ లభిస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఎరిక్ అభినందనలు తెలిపారు.

# వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సీఎం సమావేశం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 07 (జనం సాక్షి)** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి నివాసంలో సమావేశమయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణ, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులకు బాధ్యతల కేటయింపు తదితర అంశాల పై ఈ సందర్భంగా చర్చించారు. అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు...

# కామ్రేడ్ ముకుంద రావు సంతాప సభ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 7, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం సింగరేణి గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ ముకుంద రావు సంతాప సభ నిర్వహించారు. ముకుంద రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ అంబాల మహేందర్ మాట్లాడుతూ ముకుంద రావు పేదల అభ్యున్నతి కోసం ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించరని అన్నారు. పేదల పక్షాన ముకుంద రావు చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేష్, గ్రామీణ పేదల సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి దేవనూరి రాయమల్లు, నవోదయ సాంస్కృతిక నాయకుడు రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థులకు భోజన వసతి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 7, (జనంసాక్షి) :**ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఆదివారం శాఖ గ్రంథాలయంలో ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. బెల్లంపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ డాక్టర్ తోడే వంశీకృష్ణ జ్ఞాపకర్థం సోదరుడు వెంకట కృష్ణారెడ్డి, తల్లి పద్మారెడ్డి సహకారంతో ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. అమ్మఒడి ఎన్జిఓ ఆధ్వర్యంలో అభ్యర్థులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అమ్మఒడి సభ్యులు బ్రాంచ్ మేనేజర్ హనుమండ్ల మధుకర్, సభ్యులుపీక లక్ష్మణ్, మెరుగు రామకృష్ణ యాదవ్, లెంకల శ్రావణ్ కుమార్, బుకలా రంజిత్ కుమార్, గడ్డం మనోజ్ పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మంగపేట ఏప్రిల్ 07(జన ంసాక్షి)**ఇటీవల కాలంలో తిమ్మ ంపేట గ్రామానికి చెందిన దామ చంద్రశేఖర్ (35) మరణించగా ఈ విషయం తెలుసుకున్న తన తోటి స్నేహితులు జెడ్పి హైస్కూల్ తిమ్మంపేట 2002-2003 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి మిత్రులు మృతుడు చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆది వారం పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకిరెడ్డి ప్రకాశ్, కన్నం సంపత్,గాజుల సుమన్, చిలకమర్రి వేణు,ఎగ్గడి విజయబాబు,దిడ్డి విజయ్ కుమార్, చిలకమర్రి శివకుమార్,దీకొండ బాబు, దామ శ్రీను లు పాల్గొనడం జరిగింది.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 7, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం అమ్మఒడి ఎన్జిఒ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా చేపట్టారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా నేడు 246వ సారి అన్నదానం చేపట్టారు. నేటి కార్యక్రమానికి పూర్తి స్థాయి దాతలు లేకపోవడంతో గొర్ల శ్రీనివాస్ 1500/-, శాశ్వత దాత హైదరాబాద్ వాస్తవ్యులు ఇనుకోండ రమదేవి-ప్రసాద్ వెల్నెస్ కోచ్ 1116/-, ఎండీ రెహానా 500/- , బైరి యాదగిరి 1000/-, పల్లె ఆంజనేయులు - అరుణ 500/-, గాలి రాజు - లావణ్య 500/- , మెరుగు శ్రీనివాస్ 1000/-, సబ్బని నరేష్ - ధనలక్ష్మి 500/-, గోడిసెల తిరుపతి 500/- వీరందరి సహకారంతో అన్నదానం చేశారు. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశారు. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 243వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి, రంగ సురేష్, రొడ్డ హరీష్, గడ్డం మనోజ్, బొమ్మకంటి బాలకృష్ణ, యండి యూసఫ్, పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రం ఏప్రిల్ 10న ప్రారంభం



**భైంసా మార్చ్ 07 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, ముధోల్ నియోజకవర్గం లో రైతాంగానికి ప్రభుత్వం ద్వారా మద్దతు ధర కల్పించేందుకు ఈనెల 10 నుంచి జొన్న కొనుగోలు కేంద్రాలు అధికారులు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తెలియజేశారు. మొదట కుబీర్ మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ప్రారంభ మవుతుందన్నారు. మార్కెట్లో తక్కువ ధర ఉన్నందున ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 3180 రూపాయలు ఇవ్వడం జరుగుతు oదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో 16 వేల ఎకరాల్లో జొన్న పంట ఉన్నందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చినందువల్లే అధికారులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారన్నారు. మహారాష్ట్ర నుండి జొన్నలు రాకుండా చూసే అధికారులపై స్థానిక రైతులపై ఉందని తెలియజేశారు.

## పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు

### వివరాలను వెల్లడించిన సిఐ మల్లేష్



**చిట్యాల ఏప్రిల్ 7( జనంసాక్షి)** ఈనెల 6న జరిగిన హత్యా కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల ంలోని జడల్ పేట గ్రామంలో ఈనెల 6న గ్రామంలో కామిని విజయలక్ష్మి హత్యకు గురైందని సమాచారం రాగా మృతురాలు ఇం టికి వెళ్లగా తన ఇంటిలో మంచం పై గొంతు నులిమి హత్య చేశారు .భర్త కామిణీ చిరంజీవి పెద్ద కుమారుడు గణేష్ హత్య చేసినట్లు మృతురాలు చెల్లెలు అనిత ఫిర్యాదు చేసింది. గతంలో 30 సంవత్సరాల క్రితం వీరికి పెళ్లయింది. తాగుడుకు బానిసైన భర్త హత్య చేసేందుకు గతంలో హత్య ప్రయత్నం చేశారు. దాంతో పెద్దమనుషుల సమక్షం లో అతని కున్న రెండు ఎకరాల భూమిని ఆమె పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. దాంతో కక్ష పెట్టుకొని తను, పెద్ద కొడుకు గణేష్ సహాయంతో చంపి పారిపోయారు. కాగా వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని మరిన్ని వివరాలు తెలుస్తాయని సిఐ మల్లేష్ యాదవ్ పేర్కొన్నారు.

## పక్షుల దాహార్తి తీర్చడం కోసం మట్టి చిప్పలు ఏర్పాటు



**మంగపేట ఏప్రిల్ 07(జనంసాక్షి)**మండల కేంద్రంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి ఎండ తీవ్రత వలన పక్షులు మృత్యువాత పడుతున్నాయి అని ఎండ వేడి తీవ్రత ఎక్కువగా పెరగడంతో పక్షుల దాహార్తి తీర్చడం కోసం మట్టి చిప్పలు ఏర్పాటు చేసి నీటివసతి కల్పిస్తున్నట్లు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ తెలిపారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా పక్షులకు నీరు అలాగే చిరుధాన్యాలు పక్షులకు అందేవిధంగా చూడాలి అన్నారు.మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయంలో బైరీ వీరస్వామి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై గోదరి రవి కుమార్,ఫారెస్ట్ కార్యాలయంలో అలాగే ఎంపిడిఓ కార్యాలయలలో నీటితో కూడిన మట్టి చిప్పలను పక్షుల కోసం ఏర్పాటు చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా,ఉపాధ్యక్షులు పుల్లంశెట్టి అజయ్,కస్పా ముకుందం, కార్యదర్శి ఆత్మకూరి సతీష్,కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, సూర్య రోహిత్, దిలీప్ లు పాల్గొన్నారు.

# వైభవంగా ఎల్బీ కళాశాల స్వర్ణోత్సవ వేడుక

### హాజరైన పూర్వవిద్యార్థులు,అధ్యాపకులు

### కళాశాల అభివృద్ధికి పాటుపడతామని హామీ



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 07 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని లాల్ బహుదూర్ కళాశాలలో స్వర్ణోత్సవ( గోల్డెన్ జూబ్లీ ఉత్సవం) సంబరాలలో భాగంగా ఆదివారం కళాశాలలో పూర్వ అధ్యాపకులు , పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. అరుణ డిహెచ్ రావు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. కళాశాల. విద్యార్థులు. 1970. నుండి. 2023. వరకు విద్యను అభ్యసించినవారు సుమారు 1000 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు కళాశాల పూర్వ అధ్యాపకులు. పాల్గొన్నారు. కళాశాల కామర్స్. పూర్వ విద్యార్థుల సంఘం. అధ్యక్షులు గోపీచంద్ ట్రెజరర్ వైద్యనాథ్ మరియు పొల్ట్రీ సైన్స్. విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎండి సిరాజుద్దీన్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ లు మదన్మోహన్ సూర్యనారాయణ స్వదేశ్ ధర్మేంద్రరావు సత్య పరమేశ్వర్ రిటైర్డ్ అధ్యాపకులు భాగ్యవతి యాదగిరి సీతారామారావు మోహనరావు ప్రొఫెసర్ విజయబాబు మహేందర్ రెడ్డి రమణాచారి పద్మనాభరావు మరియు పూర్వ విద్యార్థులు ఏసీబీ కుమార్ బండి రజనీ కుమార్ చిన్న రాణా ప్రతాప్ పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు రిటైర్డ్ అధ్యాపకులు కళాశాల అభివృద్ధిలో తమ వంతు కృషి అందిస్తామని కళాశాల అభివృద్ధికి పాటుపడతామని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడంలో ముందుంటామని తెలియజేశారు. 50 సంవత్సరాల చారిత్రక లాల్ బహుదూర్ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎందరెందరో ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదిగారని తమను ఆ స్థాయికి తీసుకెళ్లిన లాల్ బహుదూర్ కళాశాలను ఎన్నడూ మర్చిపోలేని పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంతమంది పూర్వ విద్యార్థులం ఇక్కడ కలుసుకోవడం ఒక మహా అద్భుత సన్నివేశం అని వర్ణించారు . ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేందర్ రెడ్డి. అల్యూమిని సెక్రటరీ. డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు. పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**వరంగల్ ఈస్ట్ ,ఏప్రిల్ 07 (జనం సాక్షి)** భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం హంటర్ రోడ్ లోని అవంతి పబ్లిక్ స్కూల్ లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యం ఆరోగ్య వంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యన్ని జాగ్రత్త గా చూసుకోవాలని నిత్యం వ్యాయమం మిత ఆహారం సూత్రలను పాటించాలని అన్నారు. రానున్న రోజుల్లో బి వి ఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమలు నిర్వహిస్తామని సోమవారం నాడు హనుమకొండ పబ్లిక్ గార్డెన్లో భరత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే మంగళ్ పాండే బలి దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి కే.సత్య నారాయణ, కోశాధికారి బి. వెంకట రెడ్డి ఉపాధ్యక్షులు వి గోవింద రాజులు, చంచల్ అగర్వాల్, కన్వీనర్లు వి సీ రామారావు,బి యన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఏ.వెంకటేశ్వర్లు,రామానుజ స్వామి, పి. ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్, మాణిక్యరావు, వివేకానంద ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి



**నెరడిగొండ ఏప్రిల్7(జనంసాక్షి)**బీజేపీ అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గొడం నగేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రజలను కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారాస మునిగిపోయే నావ అని,కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి గద్దెఎక్కి ఒక్క హామీ కూడ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు.మరోసారి కేంద్రంలో బీజేపి ప్రభుత్వమే ఏర్పడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ గారే అవ్వబోతున్నారని, బీజేపి అధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఈసారి 400 సీట్లు గెలవబోతుందని జోస్యం చెప్పారు.ఈ 400 సీట్లలో అదిలాబాద్ పార్లమెంట్ కూడా ఉండబోతుందని,3 లక్షల మెజారిటీతో గొడం నగేష్ గెలవబోతున్నరని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మస్తపురే అశోక్ ప్రధాన కార్యదర్శులు సాబ్లే సంతోష్ సింగ్ సోలంకి ప్రశాంత్ బంటు ప్రవీణ్ నాయకులు రాములు నారాయణ పరుశురాం కమల్ సింగ్ కేవల్ సింగ్ జమీర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**చెన్నూర్ ఏప్రిల్ 07 (జనం సాక్షి)** నియోజకవర్గంలోని కోటపల్లి మండలం మోడల్ స్కూల్లో ప్రవేశాల కొరకు ఆరు నుండి పది తరగతుల ప్రవే ప్రవేశాల కొరకు ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని చీఫ్ సూపరిడెంట్ తుమ్మల లక్ష్మారెడ్డి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గుండేటి యోగేశ్వర్ తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలకులుగా కే కృష్ణమూర్తి వివరించడం జరిగిందని పరీక్షా కేంద్రంలో వైద్య సహాయం, త్రాగునీటి వసతి పోలీస్ నిఘా పర్యవేక్షణలో ఆరవ తరగతి పరీక్షలకు 50 మంది విద్యార్థులు హాజరుకాగా మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించిన 7, 8, 9, 10 తరగతి ప్రవేశ పరీక్షలకు 20 మంది హాజరు కావడం జరిగింది అని విద్యార్థులు నిర్ణీత సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రం చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయడం జరిగిందని అన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ రైతు దీక్షలు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి ఏప్రిల్ 07 (జనంసాక్షి)** రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంగ రైతు దీక్షలు చేస్తున్నారని, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు, ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజ కవర్గ ఇన్చార్జివర్యులు హనుమాన్ల ఝాన్సీ- రాజేందర్ రెడ్డి, ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు తో కలిసి మాట్లాడారు, రాజకీయ లబ్ధి కోసమే టిఆర్ఎస్ రైతు దీక్షలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రైతులు, ప్రజలు గుణపాఠం చెప్పిన సిగ్గు రాలేదని, కళ్ళు లేని కబోదుల్లా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తవ్విన కాలువలను మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మరమ్మతులు చేశామన్నారు, రాజకీయ డ్రామా కోసమే పంటలు ఎండిపోయాయని ప్రచారం చేస్తున్నారని, పదేళ్లుగా పట్టని రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారా రైతులను మోసం చేసేందుకే రైతు దీక్షలు భూగర్భ జలాలు అడుగంటితే కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం మాజీ మంత్రి ఎర్రబెల్లికి తగదన్నారు, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏనాడైనా రైతులను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు, పంటలు ఎండిపోతే రైతులే స్వచ్ఛందంగా రోడ్డు ఎక్కుతారన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలకుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నా రన్నారు,ప్రజా సంక్షేమంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి కృషి చేసేది ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలకు తెలుసునన్నారు, ఫోన్ ట్రైపింగ్ తో పాటు శ్రీనిధి అక్రమాలపై మాజీమంత్రి జైలుకు వెళ్లక తప్పదు అధికారంలో ఉన్నప్పుడు చోటా మోటా నాయకులకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు,రిజర్వాయర్లలో సాగు నీరు లేకుండా ఇష్టం వచ్చినట్టు విడుదల చేసి రైతుల పంటలు ఎండి పోవడానికి కారణం టిఆర్ఎస్ నాయకులే సాగు నీరు పై పంటలపై మాట్లాడే అర్హత మాజీ మంత్రి కి లేదు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు సిద్ధంగా ఉన్నారుమాజీ మంత్రి ఎర్రబెల్లికి పాలకుర్తి నియోజకవర్గం లో స్థానం లేదన్నారు, ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ ఎక్స్ ఎంపీపీ గద్దం యాకసోమయ్య రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గుగ్గిళ్ల ఆదినారాయణ,మాజీ సర్పంచ్ కమ్మగాని అంజనేయులు సీనియర్ నాయకులు మదన మోహన్ రెడ్డీ, పెనుగొండ రమేష్, మోలుగురి యాకయ్య, చిలువేరి ఇంతలా మధు, అశోక్, నారగని ఎల్లయ్య బానోత్ అనిల్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతీ ఉత్సవ కమిటీ చైర్మన్గా మాట్ల వెంకటస్వామి



**భీమదేవరపల్లిబీఏప్రిల్07(జనం సాక్షి)** ఏప్రిల్ మాసంలో జరుగనున్న మహనీయుల జయంతీ ఉత్సవాల సందర్భంగా ఆదివారం నాడు మండలంలోని ములుకనూర్ గ్రామ దళిత సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మ న్ ద్యాగల సారయ్య, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, సమ్మక్క, సారక్క,మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, ఆధ్వర్యంలో జయంతీ ఉత్స వకమటీ సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ గా మాట్ల వెంకటస్వామి, గౌరవ అధ్యక్షులు గా ములుకనూర్ గ్రామ మాజీ సర్పంచ్ మాడుల కొంరయ్య,ద్యాగల సారయ్య,మాడుగుల అశోక్, రేణిగుంట్ల బిక్షపతి, తూముల సదానందం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జయంతి ఉత్సవాల కార్యక్ర మాలను చేయ డం జరుగుతుందన్నారు. ప్రేమ్ రాజు,కొముల రవీందర్, సిద్ద మల్ల వెంకటేష్, సిద్ధమల్ల రమేష్ నాగిళ్ల చందర్, ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్, మాడుగుల మోహన్, మాడుగుల రమేష్, తాళ్లపల్లి మధుకర్ తాళ్లపల్లి అశోక్, కార్యవర్గ సభ్యులు అంబాల చక్రపాణి, కొమ్ముల నాగేష్,కాదాస్ ప్రవీణ్,పసునూరి సురేష్,కనుకం నరేష్, ఇల్లందుల కిషోర్, తాండ్ర రాజు, అంగిడి కుమారస్వామి, కండే చిరంజీవి,తాడూరి చిరంజీవి, కోఆర్డినేటర్ గడిపే అరుణ్ కుమార్, మాడుగుల సంపత్, కళాకారుల కార్యదర్శి మాడుగుల స్వామి, మాడుగుల ప్రభుదాస్, ఎన్నుకున్నట్లు .

# చిన్నబోయినపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రోగ్రాంలో

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రోపేసర్ నారాయణ



**ఏటూరునాగారం,ఏప్రిల్ 07(జనంసాక్షి).** మండల కేంద్రంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల స్పెషల్ ప్రోగ్రాం లో సాంస్కృతిక సాంప్రదాయాలతో నృత్యాలతో ఉపన్యా సాలతో ఎంతో ఉత్సవంగా ఆనందంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ నారాయణ ప్రత్యేక అతిథిగా విచ్చేసి అద్భుతమైన ఉపన్యాసాన్ని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు నారాయణ మాట్లాడుతూ ఈ ఎన్ఎస్ఎస్ టీం దత్తతగా ఎంపిక చేయడం జరిగింది ఈ విషయమే కాకుండా 3 సంవత్సరాల వరకు టిటిడబ్ల్యూ ఆర్ డి సి గర్ల్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ టీం ప్రతి సంవత్సరం ఈ గ్రామాన్ని సందర్శించి క్యాంపులు నిర్వహించాలని తెలియ చేశారు. ఇందులో భాగంగానే ఎన్ఎస్ఎస్ పోగ్రం ఆఫీసర్ ములుగు కళాశాల డాక్టర్ కె రాధిక మాట్లాడుతూ.. వారు చేసినటువంటి ఏడు రోజుల కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది అలాగే టిటిడబ్ల్యూ ఆర్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మేడం ఎన్ఎస్ఎస్ యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఇందులో భాగంగానే చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాల వార్డెన్ ప్రభాకర్ మరియు గ్రామ పెద్దలు చంద్రమౌళి, నరసింహారెడ్డి, సుజాత ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల బృందం అమూల్య, అనూష,సుకన్య, జి రాజశేఖర్ గౌడ్, మెరుగు ప్రసాదు, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న



**పాలకుర్తి ఏప్రిల్ 07 (జనంసాక్షి)** మండల కేంద్రము లోని గూడూరు గ్రామానికి చెందిన తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ బ్రహ్మచారి తండ్రి తెలుగుదేశం (కాసోజు) లక్ష్మయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు, మరణం వార్త విని తీన్మార్ మల్లన్న పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటా అని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కార్యదర్శి మాదం రజని కుమార్ , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి గాడి పెల్లి యాకన్న, వారి కుటుంబ సభ్యులు జిల్లా టీం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హెచ్ఆర్ఎస్ గార్డెన్లో లో ఇఫ్తార్ విందు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 07 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని ఖమ్మం రహదారి లో గల హెచ్ ఆర్ ఎస్ గార్డెన్ లో ఆదివారం ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసం లో భాగంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతా ప్రకాష్, చోటు, జాఫర్ బాబా, ఈదురు అరుణ, గంట నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లోనూ రాణించాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు




**చిట్యాల ఏప్రిల్ 7 (జనంసాక్షి)** యువత చదువు తోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే గం డ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆది వారం మండల కేంద్రంలో చిట్యాల క్రికెట్ ప్రీమి యర్ లీగ్ నిర్వాహక అధ్యక్షులు చింతల మహేందర్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని సీసీపీఎల్ ట్రోఫీ ని ప్రార ంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొడ్డి కిష్టయ్య య్య ,చిలుకల రాయ కుమురు, గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బండి రాజు పర్లపల్లి కుమార్, సీసీపీఎల్ నిర్వాహకులు ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో లేగ దూడ మృతి



**కొత్తగూడ ఏప్రిల్ 7జనంసాక్షి :** మహ బూబాబాద్ జిల్లా కొత్తగూడ మం డలం లోని ముస్మి గ్రామానికి చెందిన కూస సూరయ్య గల లేగ దూడ పంట పోలలోకి మేతకు వెళ్లే దారిలో కిందపడి ఉన్న కరెంటు తీగ తగిలి మృతి చెందడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన లేక దూడ విలువ సుమారు 25వేల వరకు ఉంటుందని అన్నారు.